క్లుప్తంగా

బ్రెడ్ల పంపిణీ



బ్రెడ్లు పంపిణీ చేస్తున్న శివలీల

నల్లగొండ టౌన్ : మదర్స్‌డే సందర్భంగా న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని కాన్పుల వార్డులో బాలింతలకు ఆదివారం బెడ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌కు నివాళి

నల్లగొండ: పట్టణ పరిధిలోని పానగల్‌లో ఆలకుంట్ల సతీష్ గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఆలకుంట్ల మోహన్ బాబు, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, యాదయ్యగౌడ్, ఆలకుంట్ల నాగరాజు ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత



ప్రోత్సాహకాలను అందజేస్తున్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

చిట్యాల: పదో తరగతి వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన చిట్యాల పట్టణంలోని ముదిరాజ్ కుల విద్యార్థులకు ఆదివారం చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో పాండవ ముదిరాజ్(మత్స్యకార్మిక) సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడంతోపాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గొడుగు పూజ, ఈదు యమున, పల్లెమోని తరుణ్యనందన్, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి జోగు యశ్వంత్‌లకు ఒక్కొక్కరికి వేయి నూట పదహారు రూపాయల నగదును సంఘం ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గొడుగు యాదగిరి, పల్లెమోని నర్సింహ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం కలిగించాలి



మాట్లాడుతున్న కేశవులు

రామగిరి (నల్లగొండ): ఓటర్లలో చైతన్యం కలిగించి ప్రతిఒక్కరూ ఓటు వేసేలా చూడాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని పీఆర్‌టీయూ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించి దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోట్ల రామలింగం, మధు, ఎస్‌డీ లుక్మాన్ అలీ, వేముల సైదులు, మెట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

14న బహిరంగ వేలం

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరగబోయే శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఈ నెల 14వ తేదీన కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయించడం, తలనీలాలు సేకరించేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయించేందుకు రూ:10 వేలు, తలనీలాలు సేకరించేందుకు రూ.3వేలు, తైబజార్‌కు రూ.10 వేలు, లడ్డు మిఠాయి, ప్రసాదం అమ్మేందుకు రూ.5 వేల చొప్పున డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలంలో పాల్గొనదలచినవారు 14న ఉదయం 10.30 గంటలకు నెల్లిబండ గుట్ట మీద ఉన్న దేవస్థానం వద్దకు హాజరుకావాలని కోరారు.

మాతృ దినోత్సవం

నకిరేకల్ : వాసవి కపుల్ క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని సాయి మందిరంలో ఆదివారం మాతృ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. క్లబ్ సభ్యులు తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వచనం తీసుకున్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు గుండా నరేందర్, ప్రతినిధులు కరుణ, వీరవెల్లి రఘునాథ్ రాగ కవిత, ఉప్పల వెంకటరమణ, దేవరశెట్టి సత్యనారాయణ, బొల్లం కృష్ణమూర్తి, శివకోటి ఆంజనేయులు, గట్టు శ్యాంసుందర్, కూరెళ్ల శ్రీనివాస్, గుండా శ్రీకాంత్, ఉప్పల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం



నల్లగొండ : రూట్ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ



నల్లగొండ : ఎన్నికల విధుల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

చండూరు: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు మునుగోడు నియోజకవర్గంలో చండూరులో గల డాన్ బోస్కో కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం (డీఆర్‌సీ)ను అధికారులు ఏర్పాటు చేశారు. ఆదివారం చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ దశరథ ఇతర అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. మునుగోడు నియోజవర్గంలో ఏడు మండలాలు ఉండగా 2,52,648 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,26,223, మహిళలు 1,26,421 మంది ఉన్నారు. కాగా 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 10 మోడల్ పోలింగ్ కేంద్రాలు కూడా ఉన్నాయి. 32 రూట్లు ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక పోలింగ్ అధికారి, ఒక ఏపీఓ, ఇద్దరు ఓపీఓలు ఉంటారు. మొత్తం 1,268 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. వీరితోపాటు అదనపు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. 76 మంది ప్రత్యేక బలగాలు కూడా రంగంలోకి దిగాయి. శాంతిభద్రతల పర్యవేక్షణను చండూరు సీఐ వెంకటయ్య, మర్రిగుడ సీఐ నవీన్, చండూరు ఎస్ఐ సురేష్ పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఇద్దరు సీఐలు ఐదుగురు ఎస్ఐలు, 450 మంది సిబ్బంది పాల్గొంటున్నారు.

నకిరేకల్ నియోజకవర్గంలో..

నకిరేకల్ : లోక్‌సభ ఎన్నికలకు నకిరేకల్ నియోజకవర్గంలో సర్వం సిద్ధమైంది. నియోజకవర్గంలో నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు, నార్కట్‌పల్లి, రామన్నపేట, చిట్యాల మండలాల్లో సోమవారం నిర్వహించే ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇక్కడ నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు మధ్యాహ్నం 12 గంటల తరువాత పోలీస్ బందోబస్తు మధ్య ఆర్టీసీ, ప్రైవేటు స్కూల్ బస్సుల్లో ఈవీఎంలను ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా 311 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 2,53,785 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 1,25,451 మహిళలు 1,28,330 మంది, ట్రాన్స్‌జెండర్ నలుగురు ఉన్నారు. నకిరేకల్‌లో 61, రామన్నపేట–59, చిట్యాల–54, కట్టంగూరు–43, కేతేపల్లి–35, నార్కట్‌పల్లి– 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పీఓలు–746, ఏపీఓ–746, రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 2984 మందిని నియమించారు. 311 పోలింగ్ స్టేషన్‌లకు గాను 746 బ్యాలెట్ యూనిట్‌లు వినియోగిస్తున్నారు.



నల్లగొండ : ఈవీఎం, వీవీ ప్యాట్‌లు తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది



నల్లగొండ : రూట్ బస్సులోకి సామగ్రి తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

29 రూట్లు విభజన

నకిరేకల్ నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 29 సెక్టార్‌లు, 29 రూట్లుగా విభజించారు. పోలింగ్ సామగ్రి, సిబ్బందిని తరలించేందుకు 29 ఆర్టీసీ బస్సులు, మినీ బస్సులు 22, మరో 33 ప్రైవేటు వాహనాలను వినియోగించారు. నియోజకవర్గంలో 155 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ఆయా పోలింగ్ కేంద్రాల్లో మూడు చక్రాల కుర్చీలు అందుబాటులో ఉంచారు. దివ్యాంగులు, వృద్ధులను ఇంటి నుంచి పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి వారు ఓటు వేసిన తరువాత తిరిగి ఇంటికి చేర్చేందుకు మొత్తం 100 వాహనాలు సమకూర్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు పోల్ చిట్టీల పంపిణీ పూర్తి చేశారు. ఓటరు జాబితాలో పేరు ఉండి పోల్ చిట్టీ అందకున్నా ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫొటో ఉన్న బ్యాంక్ ఖాతా పుస్తకంతోపాటు మరో 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా అధికారులకు చూపి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు నకిరేకల్ నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. 29 రూట్లు కేటాయించాం. సిబ్బంది కోసం 29 ఆర్టీసీ బస్సులు, మరో 22 మినీ బస్సులను సమకూర్చాం. మరో 33 ఇతర వాహనాలు కూడా అందుబాటులో ఉంచాం. ప్రతి ఓటర్ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేశాం. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలి.

–పూర్ణచంద్ర ఏఆర్ఓ నకిరేకల్



నకిరేకల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అదనపు కలెక్టర్, ఏఆర్ఓ పూర్ణచంద్ర



నకిరేకల్ : ఎన్నికల సామగ్రి తీసుకుంటున్న సిబ్బంది



మునుగోడు: పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు చేరుకుంటున్న సిబ్బంది



నార్కట్‌పల్లి : పోలింగ్ కేంద్రానికి చేరుకుంటున్న ఎన్నికల సిబ్బంది



కట్టంగూర్ : ప్రాథమిక పాఠశాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది



మర్రిగూడలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రం



కేతేపల్లి: పోలింగ్ సామగ్రితో వస్తున్న సిబ్బంది



చండూరు: సిబ్బందికి సలహాలు ఇస్తున్న ఆర్డీఓ సుబ్రహ్మణ్యం



చండూరు: సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది



శాలిగౌరారం : అడ్లూరు పోలింగ్ కేంద్రంలో..



మర్రిగూడ: పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



నల్లగొండ : ఈవీఎంలను సరి చూసుకుంటున్న సిబ్బంది

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

మునుగోడు: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ఆదివారం సిబ్బంది మండలంలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. చండూరులోని డీఆర్‌సీ కేంద్రం నుంచి బస్సుల్లో మండలంలోని కేంద్రాలకు వచ్చారు. మునుగోడు మండల వ్యాప్తంగా ఉన్న 26 గ్రామాల్లో 45 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఒక్కోక పోలింగ్ బూత్‌లో నాలుగురు సిబ్బంది చొప్పున 1170 మంది సిబ్బందిని నియమించారు.

కట్టంగూర్ : మండలంలో సోమవారం జరిగే లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ తెలిపారు. కట్టంగూర్ మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీలకు గాను 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా మహిళలు 18,707, పురుషులు 18,500 మొత్తం 37,207 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకోనున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఆదివారం సాయంత్రానికి ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ సామగ్రితో చేరుకున్నారు.

నార్కట్‌పల్లి : లోక్‌సభ ఎన్నికలకు నార్కట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలకు 43,139 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 21,209 పురుషులు, 21,929 మంది స్త్రీలు ఉన్నారు. 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కేతేపల్లి: లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సిబ్బంది మండలంలోని ఆయా గ్రామాలకు ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 30,788 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 14,999 మహిళలు 15,788 మంది ఉన్నారు. ఓటింగ్ నిర్వహణకు అధికారులు 35 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

చిట్యాల: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 47,502 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకోనున్నారు. వీరిలో 23,555 మంది పురుషులు, 23,947 మంది మహిళా ఓటర్లున్నారు. చిట్యాల మున్సిపాలిటీతోపాటుగా మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో మొత్తంగా 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

సమస్యాత్మక గ్రామాలివే..

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, నేరడ, గుండ్రాంపల్లి గ్రామాలను తీవ్ర సమస్యాత్మక గ్రామాలుగా అధికారులు గుర్తించారు. చిన్నకాపర్తి, ఎలికట్టె, వట్టిమర్తి, తాళ్ళవెల్లెంలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆయా గ్రామాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శాలిగౌరారం: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలు ఉండగా మొత్తం 52 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 40,410 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 19,989, స్త్రీలు 20,418, ట్రాన్స్‌జెండర్స్ ముగ్గురు ఉన్నారు. మండల వ్యాప్తంగా 215 మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు నిర్వర్తించనున్నారు. శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెంలో గల 86వ నంబర్ పోలింగ్ బూత్‌ను మోడల్ పోలింగ్ బూత్‌గా గుర్తించారు. ఊట్కూరు, పెర్కకొండారం, వంగమర్తి, ఎన్‌జి కొత్తపల్లి, అడ్లూరు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

మర్రిగూడ: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలో 34 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 30289 ఉండగా అందులో 14967 మంది పురుషులు, 15,322 మంది స్త్రీలు ఉన్నారన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ



సారె సమర్పిస్తున్న మహిళలు

నకిరేకల్ : మన ఊరు–మన సారె కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని శ్రీ కాళికామాత ఆలయంలో ఆదివారం అమ్మ వారికి సారె సమర్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మదేవర పద్మావతి, రావిరాల కవిత, చల్ల రమాదేవి, మూడుదుడ్ల వెంకటలక్ష్మీ, సరిత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నర్స్ డే

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కార్నర్ స్టోన్ ఇంటర్ నేషనల్ స్కూల్లో నర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి మెడికల్ నర్సింగ్ సూపరిండెంట్ భాగ్యమ్మ, హెడ్‌నర్స్ షాహిన్‌ఖాన్ తో పాటు 30మంది నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఆవేజ్‌బాబా పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నల్లగొండ: నల్లగొండ ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ తక్కెళ్ళ రేణుక ఆదివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, తక్కెళ్ళ జంగయ్య, ఈసం లింగయ్య, బుర్రి కృష్ణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మోహన్‌రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

గుత్తా అమిత్ సమక్షంలో..

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం నార్మాక్స్ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సుంకరి శేఖర్, సుంకరి వెంకన్న, సుంకరి భిక్షం, రూపని భిక్షం, సుంకరి సత్యనారాయణతోపాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో కోనేటి యాదగిరి, గ్రామ అధ్యక్షుడు చెరుకు సైదులు, పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్, ఉయ్యాల నరేష్, రూపని యాదయ్య, కురుపటి లింగయ్య, గుత్తా రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి దండ యాదగిరిరెడ్డి

శాలిగౌరారం: మండలంలోని భైరవునిబండ గ్రామానికి చెందిన శ్రీగంగాభవాని సమేత ఉమామహేశ్వర ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు దండ యాదగిరిరెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం దండ అశోక్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పదాల శంకరయ్య, దండ చంద్రారెడ్డి, షేక్ గౌస్, నరిగె శంభయ్య, సర్వయ్య, నారాయణరెడ్డి, భద్రయ్య, రామలింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న మోహన్‌రెడ్డి



చిట్యాల: గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

ఏళ్లు గడుస్తున్నా అసంపూర్తిగానే !



మునుగోడులో అసంపూర్తిగా ఉన్న స్త్రీశక్తి భవనం

మునుగోడు : మునుగోడు మండల కేంద్రంలో పదకొండేళ్ల క్రితం ప్రారంభమైన స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులు నేటికీ పూర్తికాలేదు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఉపాధి హామీ నిధులు రూ.25లక్షలతో 2013లో చేపట్టిన భవన నిర్మాణ పనులు నేటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. గత ఏడాది క్రితం దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. కానీ మిగిలిన పనులు పూర్తి చేయకపోవడంతో అది ప్రారంభించకముందే శిథిలమయ్యే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి స్త్రీలకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నార్కట్‌పల్లి: ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ నాగరాజు కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. మండలంలో 59 పోలింగ్ కేంద్రాలు, 5 రూట్‌లు, 35 పోలింగ్ లోకేషన్‌లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు జరుగకుండా ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, ఇద్దరు ఏఎస్ఐలు, 135 మంది పోలీస్ సిబ్బంది, ఇతర సిబ్బంది 60 మంది పర్యవేక్షణ చేస్తారని వివరించారు.